
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 13-5-2025


# కాంగ్రెస్ ఇన్‌చార్జి ఎవరు?



- రేసులో వెలిచాల, అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి - అసంతృప్తిలో పాత కాంగ్రెస్ నేతలు - పారాచూట్ నేతలకు పదవులా.. అంటూ ఆగ్రహం

**కరీంనగర్, మే 12 :**

జిల్లా రాజకీయాలకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కీలక కేంద్రం. అన్ని పార్టీల రాజకీయాలకు ఇదే కేంద్రబిందువై ముందుకు నడిపిస్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ఇన్‌చార్జి లేకుండా పోయాడు. కాంగ్రెస్‌కు జిల్లా అధ్యక్షుడిని నియమించడంలో పార్టీ అధిష్ఠానం కొద్ది నెలలుగా తర్జనభర్జన పడుతున్నది. ఇప్పుడు నియోజకవర్గానికి కూడా ఇన్‌చార్జి లేకుండా పోయాడు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఇక్కడ పోటీచేసి ఓడిపోయిన పురుమల్ల శ్రీనివాస్ వ్యవహరిస్తూ వస్తున్నారు. ఆయన ఆ పదవిలో ఉన్నా ఆయన మాట ఏది చెల్లుబాటుకాక ఆయన పంపిన ఏ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడక ఉత్సవ విగ్రహంలా ఉండాల్సి వచ్చింది. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తికిలోనై అందుకు కారణం జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ అంటూ పలు సందర్భాలలో బాహాటంగా, సమావేశాల్లో పరోక్షంగా వ్యాఖ్యానిస్తూ వచ్చారు. సమావేశాల్లో ఆయన మాట్లాడిన మాటలు ఆన్‌ది రికార్డు కావడంతో ఈ నియోజకవర్గానికే చెందిన కొందరు నేతలు అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. దీంతో షోకాజ్ నోటీస్ ఇచ్చి ఆయన ఇచ్చిన జవాబుతో సంతృప్తి చెందక టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సస్పెన్షన్ వేటు వేసింది. ఆయన ఇంకా కాంగ్రెస్‌లో తన కథ ముగిసిపోలేదని, త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి కాంగ్రెస్‌లో తన రాజకీయ భవిష్యత్ ఏమిటో చర్చించిన తర్వాత అసలు కార్యాచరణ ప్రకటిస్తానని, ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నానని చెబుతున్నారు. ఆయన ప్రయత్నాలు అలా కొనసాగుతుండగా మరికొందరు నేతలు మాత్రం నియోజకవర్గ ఇన్‌చార్జి పదవిలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

మిగతా 7లో...

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల అవగాహన కల్పన
- ఇక నుంచి మంగళవారం, శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరణ
- ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా బోర్డులు ఏర్పాటు చేయాలి
- పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



3 లో..

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే -12:**
పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేబాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- ఆర్జిదారులతో నేరుగా మాట్లాడి

సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎస్పీ.



7 లో..

# ఘనంగా తానాకాన్ - 2025 బ్రోచర్ ఆవిష్కరణ

**-ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు -తానా ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్. ఎలగందుల శ్రీనివాస్**




**కరీంనగర్ బ్యూరో, మే 12, (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ (తానా) ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా మే 24, 25 తేదీల్లో కరీంనగర్‌లోని ప్రతిమ హోటల్ నందు నిర్వహించనున్న తానాకాన్ 2025 కు సంబంధించిన బ్రోచర్ ను సోమవారం నగరంలోని ఐఎంఏ హాల్లోఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్.రావు ,ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎనమల్ల నరేష్,తానా ఆర్గనైజింగ్ చైర్మన్ డా. ఎలగందుల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డాక్టర్. చాట్ల శ్రీధర్ , డా. రాజకుమార్ ,డాక్టర్. జగన్మోహనరావు, డాక్టర్. శేషశైలజ, డాక్టర్. రవికాంత్, డాక్టర్. మహేష్ బాబు, డాక్టర్. నవీన్, డాక్టర్. నాయుడు చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్యక్రమం ఆర్గనైజింగ్ చైర్మన్ డా. ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ తానా జోన్%-%2లోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల తానా లీడర్లు సంయుక్తంగా ఈ సమావేశాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. మే 24వ తేదీన సిఎంఈ (కంటిన్యూవస్ మెడికల్ ఎడ్యుకేషన్) కార్యక్రమాలు, మే 25వ తేదీన మధ్యతరహా, చిన్నతరహా హాస్పిటల్స్ సమస్యలపై వివిధ అంశాల్లో ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ (సిఈఏ), హాస్పిటల్ పర్మిషన్లు (కొత్తవి, పునరుద్ధరణలు), పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమాలు, ట్రేడ్ లైసెన్సులు, ఎస్ టీపీ వంటి అంశాలపై నిపుణుల సమీక్షతో చర్చలు జరుగనున్నాయని వివరించారు. కార్యక్రమంలో పాల్గొనేవారికి నాలుగు సిఎం ఈక్రెడిట్ పాయింట్లు ప్రతి వైద్యులకి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ చైర్మన్‌గా డా. ఎలగందుల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డా. చాట్ల శ్రీధర్ , డా. రాజకుమార్ బాధ్యతలు చేపట్టారని పేర్కొన్నారు. మే 25, 26 తేదీలకు ఎలెక్ట్ ప్రెసిడెంట్‌గా డా. అరుణ్ కటారి, వైస్ చైర్మన్లుగా డాక్టర్. మహేందర్ బాబు, డా. సునీల్ బాబు, డాక్టర్. మంజుల, డాక్టర్. శేషశైలజలు ఎంపికయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ తానా వైద్యులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చుతాం

**-త్వరలో అమలవుతాయి-ఐ ఎన్ టి యు సి నాయకులు ధర్మపురి**

**గోదావరిఖని , మే 12 (ప్రజా జ్యోతి):**
సింగరేణి గుర్తింపు ఎన్నికల సమయంలో కార్మికులకు తాము ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చు తామని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) నాయకులు పోగుల ధర్మపురి,కచ్చకాయల సదానందం తెలిపారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఇటీవలే హైదరాబాద్ లో తమ నాయకులు జనక్ ప్రసాద్ నేతృత్వంలో యూనియన్ కోర్ కమిటీ సమావేశం నిర్వహించామని,కార్మికుల సమస్యలతోపాటు తమ యూనియన్ ఇచ్చిన హామీలపై చర్చించినట్లు తెలిపారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ సంస్థ చైర్మన్ ను వేర్వేరుగా కలిసి వివరించినట్లు చెప్పారు.అందుకు మంత్రితోపాటు చైర్మన్ కూడా సానుకూలంగా స్పందించి త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.కార్మికుల సొంతింటి పథకం,రూ.25 లక్షల వడ్డీ లేని రుణం,సింగరేణి ఆధ్వర్యంలో ఐటీ కంపెనీ,సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని,మెడికల్ రిఫరల్ కూడా సులభతరం



చేయడం, డిపెండెంట్ కు సంబంధించి మెడికల్ అన్ఫిట్ విషయంలో 98 శాతం పెంచాలని,పెండింగ్ లో ఉన్న 3700 కేసులను వెంటనే పరిష్కరించేందుకు లోక్ అదాలత్ తరహాలో ఒక కార్యక్రమం ఏర్పాటు చేయాలని తాము చేసిన విజ్ఞప్తికి అంగీకరించినట్లు వెల్లడించారు.త్వరలో ఇచ్చిన హామీలు అన్ని అమలవుతాయని వారు ధీమా వ్యక్తం చేశారు.విలేకరుల ఈ సమావేశంలోనాయకులుబేబీశ్రీనివాస్,ఆంజనేయులు,దాస్,రవీందర్‌రెడ్డి,శ్రీనివాస్,సిరిపురంనర్సయ్య,దామోదర్,రాఘవరెడ్డి,రాజవరౌళి పాల్గొన్నారు.

# బుద్ధ వ్యాస పౌర్ణమి సందర్భంగా ఘనంగా అంబారిపేట వెంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షణ

**-గిరి ప్రదక్షిణలో1000 కి పైగా పాల్గొన్న భక్తులు-జోరు ఎండలో కూడా భక్తులు గిరి ప్రదక్షిణ**





**జగిత్యాల, మే 12,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపంలోని అంబారి పేట గ్రామం లో స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వెనుక భాగంలో తిరుపతి నుండి విగ్రహాలు తెచ్చి దశాబ్దం క్రితం పున ప్రతిష్ట చేశారు, ఈ మధ్య గిరి ప్రదక్షిణ చేయడానికి అనువుగా గుట్ట చుట్టూ రోడ్డు సౌకర్యం కూడా ఏర్పాటు చేసాం అని ఆలయ ఫౌండర్ మాకునూరి జితేందర్ రావు సన్ ఆఫ్ పాపారావు తెలిపారు. ప్రతి పౌర్ణమి రోజు వందల మంది భక్తులు గిరి ప్రదక్షణ చేస్తున్నారు. గిరి ప్రదక్షణ చేయడం వల్ల కోటి జన్మల పాపాలు కూడా తొలగిపోతాయని శాస్త్రం చెందుతుంది. సోమవారం రోజున బుద్ధ,వ్యాస పౌర్ణమి సందర్భంగా జగిత్యాల లక్ష్మీ గణేష్ మందిరం సత్సంగ్ సభ్యులు శిరిడి సాయిబాబా సత్సంగ్ సభ్యులు, వివిధ సత్సంగాల సభ్యులు, డ్రెస్ కోడ్ ధరించి మాతలు, పురుషులు, గిరి ప్రదక్షిణ చేశారు, ఈ గిరిప్రదక్షిణలో దాదాపు 1000 మంది భక్తులు పాల్గొన్నారు. జగిత్యాల నుండి వచ్చిన భక్తులందరికీ, జగిత్యాలకు చెందిన మారకైలాసం గురుస్వామి, కుటుంబ సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేశారు. మాకునూరి జితేందర్ రావు జగిత్యాల నుండి వచ్చిన భక్తులకు, ఆలయం తరఫున ఒక లడ్డు, సిరప్రసాదం, భగవంతుని ప్రత్యేక దర్శనం కు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ మాకునూరి జితేందర్ రావు, తాజా మాజీ సర్పంచ్ గంగాధర్, ఆలయ చైర్మన్ మల్లేశం, వివిధ సత్సంగ సభ్యులను సమీకరించి కార్యక్రమాన్ని నిర్వహించిన బొంతపల్లి వినోద్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు స్వామి, నరసింహస్వామి, తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష పుష్పార్చన

**గోదావరిఖని , మే 12 (ప్రజా జ్యోతి):**




వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని సింగరేణి బంగ్లోస్ ఏరియా దుర్గదేవి అమ్మవారి ఆలయంలో వైభవంగా లక్ష మల్లెల పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆలయంలో లక్ష్మి అష్టోత్తర సహస్ర నామ పూజలు,లలిత సహస్ర నామ పారాయణం చేశారు.సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ సతీమణి మాలతి సూర్యనారాయణ,డైరెక్టర్ పి.పి సతీమణి విజయ వెంకటేశ్వర్లు,ఆర్జీ1,2, 3 అడ్రియాల జనరల్ మేనేజర్ల సతీమణులు ఆలయ కమిటీ,లేడీస్ క్లబ్ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మాలతి మాట్లడుతూ ప్రతి ఏడాది వైశాఖ మాసంలో వచ్చే పౌర్ణమికి గొప్ప విశిష్ఠత కలదని,అమ్మవారిని పూలతో పూజించడం వల్ల ఆయురారోగ్యాలతో సకల సౌభాగ్యాలు కలుగుతాయని,ప్రకృతి వైపరిత్యాలు తొలగిపోయి అందరు సుఖ సంతోషాలతో విలసిల్లుతారని,పాడి పంటలతో అభివృద్ధి చెందాలని ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.అన్నదానం నిర్వహించారు.ఆర్జీ1 సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు లలిత్ కుమార్,బైద్య,వారి సతిమణులు ఉమా,సుధా,లలిత,సునీత,అలివేణి, కృష్ణ,సోనాలి,నిర్మల పాల్గోన్నారు.

# జగిత్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం

**బైక్ ను ఢీకొట్టిన కారు... వ్య క్తితో పాటు చిన్నారి మృతి.**

**జగిత్యాల టౌన్ మే 12 ప్రజా జ్యోతి:**





జగిత్యాల జిల్లా కేంద్రంలోని హనుమాన్వడలో సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పట్టణంలోని హనుమాన్ వాడ కు చెందిన పాదం మల్లేశం అతని సోదరుడు శేఖర్ కూతురు వితన్వికి(18 నెలలు) చాకెట్లు కొనివ్వడానికి తమ ఇంటి నుండి దుకాణానికి పల్సర్ బైక్ బయలుదేరగా అతివేగంగా వచ్చిన కారు బైకన్ను ఢీకొట్టడంతోవారిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. మల్లేశం, వితన్వి మృతితో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

# వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్,మే 12,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణ మంచినీళ్ళ బావి నుండి గాంధీనగర్ చల్గల్ వరకు 18 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు కాగా గాంధీనగర్ వద్ద పాత వంతెనను పూర్తిగా తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా నూతన డైవర్షన్ రోడ్డు ఏర్పాటు గురించి నేషనల్ హై వే అధికారులతో ,స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి వంతెనను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అడువల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ బాలే శంకర్ పంబాల రాము కుమార్ నేషనల్ హై వే ఈ ఈ మల్లారెడ్డి డిఈ గులాబ్ సింగ్ ఏఈ సలావుద్దీన్ నాయకులు జావేద్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు



**చొప్పదండి, మే 12(ప్రజా జ్యోతి):**
చొప్పదండి అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ, పట్టణ శాఖ అధ్యక్షులు కడారి గంగరాజు, వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గల ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ స్థలం నందు ఈ కార్యక్రమం నిర్వహించారు. పంచశీల జెండాను ఆవిష్కరించి, బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో లైట్ ఆఫ్ ఆసియాగా ప్రసిద్ధి పొందిన గౌతమ బుద్ధుడి మార్గం ప్రపంచ మానవాళికి ఆదర్శమని చెప్పారు. విశ్వ జ్ఞాన సంపన్నుడు సకల జీవరాసుల ప్రేమికుడు ప్రపంచంలో స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్రం, శాంతి, అహింస, ప్రేమ, కరుణ, శీలం గుణాల ప్రబోధకుడు సిద్ధార్థ గౌతమ్ బుద్ధుడు అని అన్నారు.కార్యక్రమంలో ఉద్యోగులు కల్లేపల్లి రత్నం, జంగం అంజన్ బాబు, రిటైర్డ్ ఉద్యోగులు కడారి రాజలింగం, కళ్ళపల్లి అరవింద్ మండల ప్రధాన కార్యదర్శి, కొత్తూరి దినేష్, లింగంపల్లి శ్రీనివాస్, వడ్లూరి అనిల్, మాచర్ల మహేష్, కనుకుంట్ల రమేష్, కొత్తూరి అశోక్, మాచర్ల ప్రణయ్, దీకొండ హరీష్, గసికంటి మహేష్ కల్లెపెల్లి ప్రేమ్ కుమార్, రోహిత్, రామారావు,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్టులు, బ్యాట్ ల పంపిణీ




**చొప్పదండి, మే 12(ప్రజా జ్యోతి):**
చొప్పదండి లో ప్రతి సంవత్సరం నిర్వహించే చొప్పదండి ప్రీమియర్ లీగ్ 4వ సీజన్ సందర్భంగాపట్టణంలోని 4వ వార్డ్ టీమ్ సభ్యులకు టీషర్ట్ లు, బ్యాట్ లు పంపిణీ చేసినట్లు బిజెపి జిల్లాకార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపారు. గత మూడు సంత్సరాలుగా వేసవి సెలవుల్లో సి పి ఎల్ ప్రారంభించి పట్టణ ప్రజలకు, క్రీడాకారులకు, క్రికెట్ అభిమానులకు మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్న నిర్వాహకులనుఅభినందించారు. సి పి ఎల్ ప్రారంభమైన మూడు సీజన్లకు గాను రెండు సీజన్లలో కప్ తాము కౌన్సిలర్ గా ఉన్న 4వ వార్డ్ కే రావడం సంతోషంగా ఉందని చెప్పారు.ఈ సీజన్ లో కూడా క్రీడాకారులు బాగా రాణించి మరోసారి కప్ సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచికట్ల మల్లేష్, తాడూరి రామకృష్ణ, కోటగిరి ప్రశాంత్ నిర్వహకులు మరిమడ్ల రాజిరెడ్డి, రొడ్డవెని తిరుపతి, మరిమడ్ల మహిపాల్, పిట్టల సందీప్, 4వ వార్డ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో మాతాశిశు కేంద్రంలో పసికందు మృతి

**జగిత్యాల, మే12, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లికి చెందిన రాజు, జ్యోత్స్న దంపతులకు శనివారం బాబు జన్మించగా శిశువు అనారోగ్యంతో ఉండడంతో, మెరుగైన వైద్యం అందించాలంటే ప్రైవేటు ఆసుపత్రికి తరలించమని తల్లిదండ్రులను సూచించిన డ్యూటీ డాక్టర్.శిశువును ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే పరిస్థితి విషమించడంతో తిరిగి మాతా శిశు కేంద్రానికి తరలించే సమయంలో మరణించిన శిశువు.మాతాశిశు కేంద్రంలోని డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే తమ బాబు మరణించాడని ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు.ఆసుపత్రి వద్దకు చేరుకొని కేసు నమోదు చేసి, వైద్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన పోలీసులు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు

**–...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల అవగాహన కల్పన**

**-ఇక నుంచి మంగళవారం, శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరణ**

**-ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా బోర్డులు ఏర్పాటు చేయాలి**

**-పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే -12:**
పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, డ్రైయిన్ సమస్యల పై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు. వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలో కూడా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా డ్రైయిన్ లలో ప్లాస్టిక్ బాటిల్స్, చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైయిన్ లలో నీటి ప్రవాహకం ఆటంకం ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పారిశుధ్య వాహనాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పోడి చెత్త సేకరించడం జరుగుతుందని, మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని, ప్రజలు దీనిని గమనించి వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు. ప్రతివారం వార్డ్ అధికారులు వారి పరిధిలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు చేసి అందిస్తున్న ఇండ్లను ఎంపిక చేసుకుని వారికి బహుమతులు అందించి సన్మానించాలని, మున్సిపాలిటీ సహకరిస్తున్న ఇండ్లకు స్వచ్ఛ హౌస్ స్టిక్కరింగ్ అంటించాలని కలెక్టర్ తెలిపారు. ఒక వార్డులో స్వచ్ఛ హౌస్ ఎన్ని ఉన్నాయనే దాని పై వార్డు అధికారుల పని తీరు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని , రెగ్యులర్ గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు. పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు,చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ పై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి







**కోనరావుపేట:మే.12(ప్రజా జ్యోతి):**
ఈనెల20న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రికసమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడుఎగమంటి ఎల్లారెడ్డి కోరారు. ఈరోజు సమ్మె పోస్టర్ను హమాలీ సంఘనాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలనుమారుస్తున్నందుకు నిరసనగా ఈ సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. ఈసమ్మెలో ఎల్బీసీ ఉద్యోగులు, బ్యాంకుల సిబ్బంది, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు, భవన నిర్మాణరంగ కార్మికులు, వా వ వా లీ లం, వం ధ్యా వ్నా భోజనకార్మికులు,గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది, ఔట్ సోర్సింగ్, ఆటో కార్మికులు, బీడీ కార్మికులు పాల్గొని,విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎగదండి లక్ష్మణ్ అనిల్ శంకర్ వేస్తా హరీష్ రమేష్ రవి దాసు హమాలీకార్మికులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధికి రూ3కోట్ల నిధులు మంజూరు

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని , మే 12 (ప్రజా జ్యోతి):**
రామగుండం నియోజక అభివృద్ధి కోసం రూ.3కోట్ల నిధులు మంజూరు అయినట్లు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ మేరకు సోమవారం న ́ చి ఎా ల య ́ ం ల ో రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆయన కలిసి రామగుండం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి రూ.3కోట్లను కేటాయించినట్లు రాజ్ ఠాకూర్ చెప్పారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలోని రాజీవ్ రహదారిపై సిమ్స్ కాలేజీనీ దాని అనుబంధ గల జిజిహెచ్ ఆసుపత్రినీ కలుపుతూఫుట్ ఓవర్ బ్రిడ్జి,సిమ్స్ కాలేజీ ముందు అందమైన ముఖాద్వారం నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.నిధులు కేటాయించిన మంత్రికి రామగుండం నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.అనంతరం రోడ్లు అండ్ భవనాలు శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డిని కలిసి పనులను వివరించినట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ ఉన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు తొత్తుగా వ్యవహరిస్తున్న ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి

## ఫీజుల దోపిడీకి విద్యాశాఖ అధికారుల వత్తాసు



జమ్మికుంట, మే12( ప్రజాజ్యోతి ):: ప్రైవేట్ పాఠశాలల నిర్వహణపై హుజురాబాద్ మండల విద్యాధికారికి ఎన్నిసార్లు వినతి పత్రం అందించిన వాటిపై చర్యలు తీసుకోకుండా అలాంటి పాఠశాలలకు తొత్తుగా వ్యవహరిస్తున్న ఎంఈఓ ని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపల్లి రోహిత్ తెలిపారు.. హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోహిత్ మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణంలోని శ్రీ కాకతీయ పాఠశాలకు అనుమతులు విద్యాశాఖ నుండి ఉండగా పాఠశాల పేరు మాత్రం వేరే పేరు పెట్టుకుని అడ్మిషన్లు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.. ప్రైవేట్ పాఠశాలలు విద్యా వ్యాపారం చేస్తున్నాయని, అక్షరాలతో లక్షల రూపాయలు చేస్తూ ఇష్టానుసారంగా ప్రకటనలు ప్రచారం చేస్తున్న విద్యాశాఖ పట్టించుకోవడంలేదని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడి అరికట్టకుండ వారికి వత్తాసు పలుకుతూ వారు చేస్తున్న విద్యా వ్యాపారానికి సహకరిస్తురని మండిపడ్డారు... డీఈఓ ఎంఈఓల్ల అండదండలతోనే ప్రైవేట్ పాఠశాలల వారు ఇష్టానుసారంగా ఫీజుల వసూలు చేస్తున్నారని అన్నారని అన్నారు. అడ్మిషన్ ఫీజు స్కూల్ పిజు, యూనిఫామ్ పిజు, పుస్తకాలు స్టేషనరీ పేరట లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ప్రైవేట్ పాఠశాలలు ఎక్కడ కూడా విద్యాశాఖ నిబందలు పాలించడం లేదని మౌలిక వసతులు లేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయని నిబంధనలు విరుద్ధంగా తోక పేర్లు అయిన ఇంటర్నేషనల్, వరల్డ్, ఈ టెక్నో టెక్నో కరికులం అంటూ ప్రచారం చేస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు... ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాధకృష్ణ, శివ, మహేష్, అరుణ్, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

# బజరంగ్దళ్ యూత్ ఆధ్వర్యంలో జవాన్లకు నివాళులర్పించిన యువకులు

కోనరావుపేట:మే. 12(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని నాగారం గ్రామంలో దేశ భద్రత లో ప్రాణాలు పణంగా పెట్టి వీరమరణం పొందిన భారత జవాన్లకు బజరంగ్దళ్ యూత్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు అనంతరంగ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ తీసి వీర జవాన్లకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.మాతృభూమి కోసం అమరులై ప్రాణాలర్పించిన వీర జవాన్ల సేవలు దేశం మరువదని అన్నారు.దేశం కోసం వారు చేసిన సేవలు అమరులైన జవాన్ల త్యాగాలు యావత్ దేశం స్మరించుకుంటుందని పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన కాల్పుల్లో భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు కొమ్ము మధు ఉపాధ్యక్షులు మ్యాకల శ్రవణ్కార్యదర్శి బొడ్డు ఉజ్వసంత్భజరంగ్ దళ్ సభ్యులు మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు

## ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే -12: అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు చేయాలనిలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం కింద వచ్చిన దరఖాస్తుదారుల గతంలో ఏదైనా ఎన్.పి.ఏ ఉందా, వారి క్రెడిట్ హిస్టరీ పరిశీలించి అర్హులైన జాబితా బ్యాంకర్ల ద్వారా సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మే 14 వరకు ఎంపిడిఓలు మండలాల వారీగా బ్యాంకులో ఆమోదించిన అర్హుల జాబితా వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి గారికి సమర్పించాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డిఆర్డిఓ అర్హుల జాబితా వివరాలను సంబంధిత ఎమ్మెల్యేలకు అప్పగించాలని, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల ఆమోదంతో తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. రాజీవ్ యువ వికాసం తుది జాబితా ప్రకారం లబ్దిదారుని పేరు మీద బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, జూన్ 1 లోపల యువ వికాసం యూనిట్ మంజూరు పత్రాలు జారీ చేయాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మే 12 :- మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్కులు సాధించిన వారు, ఐటిఐ (డ్రాఫ్ట్) మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5,000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 2,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సోషల్ మీడియాలో వచ్చే మతపరమైన అసత్య ప్రచారాలను నమ్మవద్దు

## పట్టణ సిఐ వరగంటి రవి



జమ్మికుంట, మే12( ప్రజాజ్యోతి ): సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా మతపరమైన రెచ్చగొట్టే అసత్య ప్రచారాలను నమ్మవద్దని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.. జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మన దేశంలో జరుగుతున్న సంఘటనలకు సంబంధించి కుల మతాలకి అతీతంగా అందరూ దేశ రక్షణకై కట్టుబడి ఉండాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని అవగాహన కల్పించినారు..

# జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి వేడుకలు



చొప్పదండి, మే 12 (ప్రజా జ్యోతి): పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో సోమవారం పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకం, అర్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. లక్ష్మీ ,జ్ఞాన సరస్వతి ,లలితాదేవి లకు వేద పండితులు పూజా కార్యక్రమాలను నిర్వహించివచ్చిన భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు. పల్లకి సేవలో పలువురు భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం,మే 12 ,ప్రజాజ్యోతి:తీగలగుట్టపల్లికి చెందిన మోకినపల్లి శ్రీనివాస్ (38) అనే వ్యక్తి సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయం,లో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య అంజలి,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం



కిషన్ రావు పేట్ గ్రామానికిచెందిన మోకినపల్లి శ్రీనివాస్ (38) తీగలగుట్టపల్లి లోని ఒక ఇంటిలో కిరాయికి ఉంటూ ఆటో కన్సల్టెన్సీ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు,పులమళ్ళ యాదగిరి,భూపతి పాపయ్య,రెడ్డి రాజు,నగునూరు గోపి అనే వారితో కలిసి కొంతకాలంగా శ్రీనివాస్ ఇసుక క్వారీలో,హైదరాబాద్ లో భూములలో పెట్టుబడులు పెట్టాడు,మృతుడు శ్రీనివాస్ కు ఇవ్వవలిసిన డబ్బులు పై నలుగురు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ మానసికంగా వేధించడంతో అట్టి వేధింపులు తట్టుకోలేక శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి భార్య అంజలి తెలిపారు,మృతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు,

## హమాలి కార్మికుల సంక్షేమ బోర్డు కోసం ఈ నెల 20న సమ్మె

**హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎడవెల్లి ముత్యంరావు**




కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 12:
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి జాఫరా?న్పేట్ మంగపేట్ పెగడపల్లి మడిపల్లి అంకంపల్లి తదితర గ్రామాల్లో కరపత్రాలను పంచారు దేశవ్యాప్త సమ్మె పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో హామాలి యూనియన్ నాయకులు రమేష్ సమ్మయ్య మధునయ్య రవి మల్లేశం నరసయ్య శంకర్ తిరుపతి రాజయ్య మల్లయ్య సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియాలో సిఎంఓ డా.కిరణ్ రాజ్ కుమార్ పర్యటన



రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి) :
సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ సోమవారం రామగుండం-3 ఏరియాలో పర్యటించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇది ఆయన తొలి పర్యటన. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆయనకు శాలువా కప్పి, మొక్క బహుకరిస్తూ స్వాగతం తెలిపారు. తర్వాత డాక్టర్ కిరణ్ స్థానిక డిస్పెన్సరీని సందర్శించి అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం తదితర అధికారులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండు కి సన్మానం



జమ్మికుంట, మే12( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి లో దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండు కి గంగ్రపల్లి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.. ఈ సందర్భంగా గంగ్రపల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్ మాట్లాడుతూ.. గంగ్రపల్లి కి చెందిన బత్తుల పాండు అంబేద్కర్ యువజన సంఘం లో రాష్ట్ర స్థాయిలో క్రియాశీల పాత్ర పోషించి దళిత జాతికి తను చేసిన సేవలకు గాను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి బత్తుల పాండు కి రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ఇచ్చిందని అన్నారు.. ఈ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో సన్మానం చేయడం చాలా సంతోషం గా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో రౌతు అఖిల్ కుమార్,చల్ల నరసయ్య, శ్యామల సంతోష్, రావుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 12:
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ కు చెందిన రాజమణి చందపల్లి శివారులో గల సర్వే నెంబర్ 645 లో 100 చదరపు గజాల భూమి ప్రభుత్వం తమకు కేటాయించిందని, అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు తమకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు .ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన రాజు సర్వే నెంబర్ 113ఏ/1 లో ఉన్న ఎకరం 3 గుంటల భూమి తన తండ్రి పేరు మీద ఉందని, తెల్ల కాగితాలపై సంతకం తీసుకొని తన తండ్రి భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు

**-అదనపు కలెక్టర్ డి.వేణు**

**-ప్రతి రోజు 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి**

**-పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే - 12:
నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్ద కాల్వల, ములసాల గ్రామాల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు



**చొప్పదండి, మే12(ప్రజా జ్యోతి):** చొప్పదండిలోని సాయిబాబా ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు అభిషేకం, 10 గంటలకు పూజ కార్యక్రమం, పల్లకి సేవ, 12 గంటలకు మధ్యాహ్న హారతి, ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ గుర్రం హనుమంత రెడ్డి, కోశాధికారి దండే లింగన్న, సంయుక్త కార్యదర్శి దూస రాము, కార్యవర్గ సభ్యులు కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, కొత్తపల్లి శ్రీనివాస్, గుర్రం రవీందర్ రెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ నర్సుగా కె. జ్యోతిరెడ్డి

**- నర్సుల దినోత్సవం సందర్భంగా సన్మానం**

**రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి) :**అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రామగుండం-3 ఏరియా డిస్పెన్సరీలో సేవలందిస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సు కె.జ్యోతిరెడ్డిని ఉత్తమ నర్సుగా గుర్తించి సన్మానించారు. సోమవారం స్థానిక డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి



రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ జి.ఎం. నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతిరెడ్డిని శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యరంగంలో నర్సుల పాత్ర కీలకమని, వారు అందించే సేవలు ప్రజారోగ్యంలో అపూర్వమైనవి అని అన్నారు. నర్సులు నిరంతర శ్రద్ధతో రోగులకు మెరుగైన సేవలందిస్తున్నారని, వారిని గుర్తించి సత్కరించడం సమాజ బాధ్యతగా పేర్కొన్నారు. కె.జ్యోతిరెడ్డి అనుభవంతో పాటు క్రమశిక్షణతో సేవలందిస్తున్న నర్సుగా డిస్పెన్సరీలో ఆదర్శంగా నిలుస్తున్నారని వైద్యశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిస్పెన్సరీ విభాగాధిపతి డా. వి. కళ్యాణ చక్రవర్తి, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డా. రామకృష్ణ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

**కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి**

**కరీంనగర్ క్రైం,మే 12 ,ప్రజాజ్యోతి:**డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అని,డ్రగ్స్ మత్తులో జీవితం నాశనం అవుతుందని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకాన్ని నిషేధిస్తూ డ్రగ్స్



నిర్మూలనలో భాగంగా సే నో టూ డ్రగ్స్ పోస్టర్‌ను కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల సమాజంలో యువశక్తి విచ్ఛిన్నం అవుతుందని,డ్రగ్స్ మత్తులో దాడులు నేరాలు పెరుగుతున్నాయన్నారు.డ్రగ్స్ నిర్మూలనకు ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గి మంచి భవిష్యత్‌ను కోల్పోతారన్నారు.డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వాలని,వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో మార్పునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సెల్ సభ్యులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## శ్రీ వేణుగోపాల్ స్వామి రథోత్సవంభక్తజనంతో పులకించిన కనగర్తి

**కొనరావుపేట.12(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం అత్యంత రమనీయంగా సాగింది వైశాఖ పౌర్ణమి సందర్భంగా స్వామివారిని పల్లకిలో తీసుకువెళ్లి రంగురంగుల పూలతో ముస్తాబు చేసిన రథం పై అసినులు చేశారు వివిధ గ్రామాల నుండి ఆశేషంగా తరలివచ్చిన భక్త జనవాహిని రథంపై ఉన్న స్వామివారిని దర్శించుకుని స్వామివారికి కుటుంబ సమేతంగా మొక్కులు మొక్కారు ప్రధాన ఆలయం నుండి పురవీధుల గుండా స్వామివారి రథన్ని లాగుతూ యువకుల



నృత్యాలతో భజనల సంకీర్తనలతో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.

## భారత సైనిక త్రివిధ దళాల క్షేమం కోసం ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, మే12( ప్రజాజ్యోతి ):** భారత సైనిక త్రివిద దళాలకు మద్దతుగా వారి క్షేమం కోసం జమ్మికుంట శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.. భారత దేశంలో త్రివిధ దళాలకు క్షేమార్థం భగవంతుని అనుగ్రహం ఉండాలని సోమవారం పౌర్ణమి సందర్భంగా 108 లీటర్ల ఆవుపాలు, 108 కొబ్బరికాయలతో ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది యుద్ధం కాదని ధర్మం కోసం దేశ గౌరవం కోసం పోరాటమని మన ఐక్యత మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు పాకిస్తాన్ కు భారతదేశం ఏంటో స్పష్టంగా చెప్పే సమయం వచ్చిందని భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైందో చూపే సమయం ఇదని అందుకే మన త్రివిధ దళాల సైనికులకు శ్రీ విశ్వేశ్వర స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి మరింత శక్తి యుక్తులను వారికి ప్రసాదించి ఉగ్రమూకులను తుద ముట్టించి భారతదేశం విజయపతానికి దూసుకెళ్లాలని ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ఆ విశ్వేశ్వర స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన పుర ప్రముఖులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, భవాని భజన మండలి, భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు

**మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వెంకట్ రెడ్డి, దుర్గం సూరయ్య, రైతు సంఘం మల్లన్న, బొంకూరు మధు, దుర్గం స్వామి లు**




**ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి) మే 12:** గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు అని మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, ప్రజాస్వామిక ఉద్యమకారులు పోరెడ్డి వెంకటరెడ్డి, దుర్గం మల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దుర్గం సూరయ్య, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న , ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరు మధు, నేతకాని మహార్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామిలు అన్నారు. ఈ మేరకు సోమవారం రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్వల్ దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు నిర్వహించిన భగవాన్ బుద్ధ జయంతి , సమతా గ్రంథాలయ ప్రారంభోత్సవం వేడుకల్లో వారు పాల్గొని భగవాన్ గౌతమ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలు వేసి బౌద్ధ ఉపాసకులతో కలిసి బుద్ధ వందనం చేశారు. అనంతరం దుర్గం నగేష్ దంపతులు వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన సమత బాలల గ్రంథాలయంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు భగవాన్ గౌతమ బుద్ధుని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల ఆశయాలకు అనుగుణంగా పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా తమ యొక్క జ్ఞానాన్ని తమ యొక్క సమయాన్ని తమ యొక్క సంపదను



అన్నగారిన సమాజం కోసం కేటాయిస్తూ అందరూ జ్ఞానవంతులు కావాలని వారి ఇల్లునే లైబ్రరీగా మార్చి సమతా బాలల గ్రంథాలయాన్ని ప్రారంభించడం చాలా గొప్ప విషయ మని కొనియాడారు. గ్రంథాలయాలు విజ్ఞానా నికి నిలయాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాల యానికి వచ్చి పుస్తకాలు చదువుకోవాలన్నారు. గ్రంథాలయంలో దినపత్రికలతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు లభిస్తాయని, వాటిని ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు . అనంతరం సమతా ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు వడ్డించి, ఆరగించారు. సామాజిక సేవా కార్యకర్త, రిటైర్డ్ పోలీసు దేవి లక్ష్మీనరసయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ నాయకులు దుర్గం ప్రేమ్ కుమార్, రత్నం బాబురావు, సమతా సైనిక దళ్ నాయకులు దూట రాజు, కుమ్మరి యువరాజ్ , చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, సొనపురి శ్రీనివాస్, ఆత్రం హరీష్, దాసరి వంశీ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు పెగడపల్లి నారాయణ, బూడిద మహేందర్, మేర జేఏసీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గూడూరు లవన్ కుమార్, ఐఎఫ్టియు నాయకులు జనగామ రాజన్న, సంతోష్, రామటంకి మల్లేష్ , నేతకాని సంఘం నాయకులు దుర్గం వెంకట నరసయ్య, రామటంకి రమేష్, చందనగిరి శంకర్, జి సతీష్, కుమార్ గౌడ సంఘం నాయకులు పరకాల మురళి, మాల సంఘం నాయకులు మేకల పోశం, ఈసారపు కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరుగు అభిషేక్ మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత,అన్నపూర్ణ కాలనీ మహిళలు మెరుగు దేవమ్మ, ఈదునూరి మల్లమ్మ ,ఈదునూరి ప్రమీల, గట్టుపల్లి నిరుపమ, బురిడీ మల్లమ్మ, ప్రియా, శిరీష , విద్యార్థిని విద్యార్థులు పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం




**కోరుట్ల మే 12 ప్రజాజ్యోతి** ప్రతినిధిఃశాతవాహన యూనివర్సిటీ సోమవారం విడుదల చేసిన పీజీ మొదటి మరియు మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.నసీమా భాను ఎం కామ్ సి ఎ మూడవ సెమిస్టర్ లో 7.74 జీపీఎ ,చింతకింది చందన 7.73 జి పి ఏ ,తోడేటి రచన ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ మూడవ సెమిస్టర్ లో 7.05 జీపీఎ ,మండపల్లి ఉమారాణి 7.03 జీపీఎ ,హజ్రా ఫిర్దౌస్ ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ మొదటి సెమిస్టర్ లో 7.82 జిపిఎ, వేముల రచన 7.62 జిపిఎ, ఎం కామ్ కంప్యూటర్స్ మొదటి సెమిస్టర్ లో మాలెపు మౌనిక 6.74 జిపిఎ, బండి కావ్య శ్రీ 6.72 జిపిఏ సాధించి యూనివర్సిటీలోనే అగ్రస్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ,డైరెక్టర్లు గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం,మే 12. ప్రజాజ్యోతిః**

పొలంపల్లి ములుగుపల్లి ఫీడర్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.11 కేవి లైన్లో కంట్రోల్ హెవీ స్విచ్చులు అమర్చడం వల్ల అంతరాయం కలుగుతుందని అన్నారు. ఫీడర్ల పరిధిలోని గ్రామాలు ములుగుపల్లి దుంపిల్లపల్లి పోలారం ఉట్లపల్లి మహబూబ్ పల్లి స్తంభంపల్లి వజినపల్లి కొనంపేట పోలంపల్లి గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ అధికారులు కోరారు.

## గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

**భీమదేవరపల్లి మే 12 ప్రజా జ్యోతి....**

గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ వ్యక్తి నీ అరెస్ట్ చేసినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం ఆదివారం సాయంత్రం ముల్కనూర్ గ్రామ శివారులో నరతహరి తండా కి వెళ్ళే దారిలో ఒక వ్యక్తి గంజాయి కలిగి ఉన్నాడని నమ్మదాగిన సమాచారం మేరకు, పోలీసులు ప్రదేశానికి వెళ్ళగా, అక్కడ ఉన్న వ్యక్తి పోలీస్ వారిని చూసి పారి పోవుటకు ప్రయత్నం చేయగా, వెంటనే పోలీస్ వారు అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా, మాడుగుల ప్రజ్వల్ , లడ్డు 19 , ముల్కనూర్ గ్రామానికి చెందిన కోటగడ్డ, వ్యక్తిగా గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. తాను ఒక సంవత్సరం క్రితం నుండి గంజాయి అలవాటు పడిన పద్ధతులు తెలిపాడు.

## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ దంపతుల పూజలు

**గణపురం ప్రజాజ్యోతి మే 12ః** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వైశాఖమాస వ్యాస మాస పౌర్ణమి సోమవారం పర్వదిన సందర్భంగా వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి, నందీశ్వరుని పూజ అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు పూలమాలలు సమర్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి మే 12ః**గణపురం మండలంలోని కొండంపల్లి గ్రామానికి చెందిన మాదాసు వినోద సదయ్య గార్ల ద్వితీయ పుత్రుడు కుమారస్వామి వెడ్స్ హర్షిని వివాహ వేడుకలకు సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొండం బాల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి కొండం రవీందర్ రెడ్డి పోషణ మహేష్ దాసరి శ్రీకాంత్ సుంకరి రజనీకర్ రెడ్డి సులుగూరి రమణారెడ్డి సుంకరి రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేబాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్**

**-అర్జిదారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎస్పీ.**

**జగిత్యాల, మే12,(ప్రజాజ్యోతి)ః**



జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా,సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతోనేరుగామాట్లాడి,వారిసమస్యలనుపరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

**జగిత్యాల, మే12,ప్రజాజ్యోతిః**

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైల్ శిక్షను విధించారు వివరాల్లోకి వెళ్తే కొండారెడ్డి పాలెం ,ఆంధ్రప్రదేశ్ కి చెందిన మాచానూరు కొండయ్య 22 సంవత్సరాల అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతుండగా జిల్లా కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ గారు సంబంధిత వ్యక్తి పై కేసు నమోదుచేసి కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి శ్రీ కరుణాకర్ సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కొండయ్య కు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.ఇలా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కాబట్టి మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్.ఐ సూచించారు.

# కాంగ్రెస్ ఇన్‌చార్జి ఎవరు?

**- రేసులో వెలిచాల, అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి - అసంతృప్తిలో పాత కాంగ్రెస్ నేతలు**

**- పారాచూట్ నేతలకు పదవులా.. అంటూ ఆగ్రహం - గాంధీభవన్‌కు వెళ్లేందుకు ఏర్పాట్లు**

**కరీంనగర్, మే 12 :**

జిల్లా రాజకీయాలకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కీలక కేంద్రం. అన్ని పార్టీల రాజకీయాలకు ఇదే కేంద్రబిందువై ముందుకు నడిపిస్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ఇన్‌చార్జి లేకుండా పోయాడు. కాంగ్రెస్‌కు జిల్లా అధ్యక్షుడిని నియమించడంలో పార్టీ అధిష్ఠానం కొద్ది నెలలుగా తర్జనభర్జన పడుతున్నది. ఇప్పుడు నియోజకవర్గానికి కూడా ఇన్‌చార్జి లేకుండా పోయాడు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఇక్కడ పోటీచేసి ఓడిపోయిన పురుమల్ల శ్రీనివాస్ వ్యవహరిస్తూ వస్తున్నారు. ఆయన ఆ పదవిలో ఉన్నా ఆయన మాట ఏది చెల్లుబాటుకాక ఆయన పంపిన ఏ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడక ఉత్సవ విగ్రహంలా ఉండాల్సి వచ్చింది. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తికిలోనై అందుకు కారణం జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ అంటూ పలు సందర్భాలలో బాహాటంగా, సమావేశాల్లో పరోక్షంగా వ్యాఖ్యానిస్తూ వచ్చారు. సమావేశాల్లో ఆయన మాట్లాడిన మాటలు ఆన్‌ది రికార్డు కావడంతో ఈ నియోజకవర్గానికే చెందిన కొందరు నేతలు అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. దీంతో షోకాజ్ నోటీస్ ఇచ్చి ఆయన ఇచ్చిన జవాబుతో సంతృప్తి చెందక టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సస్పెన్షన్ వేటు వేసింది. ఆయన ఇంకా కాంగ్రెస్‌లో తన కథ ముగిసిపోలేదని, త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి కాంగ్రెస్‌లో తన రాజకీయ భవిష్యత్ ఏమిటో చర్చించిన తర్వాత అసలు కార్యాచరణ ప్రకటిస్తానని, ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నానని చెబుతున్నారు. ఆయన ప్రయత్నాలు అలా కొనసాగుతుండగా మరికొందరు నేతలు మాత్రం నియోజకవర్గ ఇన్‌చార్జి పదవిలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా ఎంపీ స్థానంలో పోటీ చేసి పరాజయంపాలైన వెలిచాల రాజేంందర్‌రావు, పట్టభద్రుల నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి పేర్లు తెరపైకి వస్తున్నాయి. రాజేందర్‌రావు ఇంతకాలం డీసీసీ అధ్యక్ష పదవికోసం పోటీపడుతూ వచ్చారు. ఆ పదవి వ్యవహారం ఎటూ తేలకపోవడంతో దాంతోపాటు ప్రస్తుతం ఖాళీ అయిన నియోజకవర్గ ఇన్‌చార్జి పదవి కోసం కూడా ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిత్వం పొందేందుకు మొదటి స్థానంలో పోటీలో ఉండవచ్చని ఈ పదవి కోసం అందరూ ప్రయత్నిస్తున్నారు. రాజేందర్‌రావుకు మద్దతుగా మాజీ కార్పొరేటర్లతోపాటు మరికొందరు ఇప్పటికే డీసీసీ అధ్యక్ష పదవి అప్పగించాలని కోరడం కోసం గాంధీభవన్‌కు వెళ్లారు. ప్రస్తుతం ఆయన నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలతో ఫోన్‌లో మాట్లాడుతూ తాను ఇన్‌చార్జి పదవి కోసం ప్రయత్నిస్తున్నానని, మద్దతు ఇవ్వాలని కోరుతున్నారని ప్రచారం జరుగుతున్నది. మరోవైపు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి శ్రీధర్‌బాబు, ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్లుగా చెబుతున్న అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించవచ్చనే ప్రచారం జరుగుతున్నది. ఈ ఇద్దరు నేతల ప్రచారం చూసిన పాత కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. వీరికి మద్దతు ప్రకటిస్తున్న మాజీ కార్పొరేటర్లందరు ఇతర పార్టీలకు వెళ్లి ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో చేరిన పారాచూట్ నేతలని, వారిని విశ్వాసంలోకి తీసుకుని, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని పట్టుకుని ఉన్న తమలాంటి వారిని విస్మరిస్తున్నారని పాత సీనియర్ నేతలందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు జెండా మోసి, ఎన్నికల్లో ఓట్లేయించిన వాళ్లమైన విస్మరించడం ఏమిటని అసంతృప్తిగా ఉన్నారు. వీరంతా రెండు రోజుల క్రితం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి తమ ఆవేదనను తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుని దృష్టికి, ఇతర ముఖ్యుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి సీనియర్ కాంగ్రెస్ నేతలకు న్యాయం చేయాలని కోరితే ఆయన వారికి పార్టీ నాయకత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని నచ్చజెప్పినట్లు సవ రీచారం. వారు దాంతో సంతృప్తిచెందక గాంధీభవన్‌కు వెళ్లి తమ గోడు వెళ్లబోసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లను కలిసి ఈ వ్యవహారంలో తమకు న్యాయం చేయాలని కోరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.